www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 21 | ఏప్రిల్ | 2026
పేజీలు : 8

## రోడ్డెక్కిన మక్క రైతులు



-భారీ రాస్తారోకో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన
-కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు ధర్నా

2 లో

## అంతా ఆయన ఇష్టమే..!



-కార్పొరేషన్‌లో ఇంజనీరింగ్ అధికారి ఇష్టారాజ్యం
-ఆవేదనలో రైతులు

**ప్రజాపక్షం/ఖమ్మం :** కార్పోరేషన్‌లో ఓ ఇంజనీరింగ్ అధికారి ప్రలోభాలకు గురై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను సంతృప్తి పర్చిన వారి పట్ల ఒక రకంగా, ఇతరుల పట్ల మరో రకంగా వ్యవహరిస్తున్నారని వారు వాపోతున్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ధంసలాపురం చెరువు సమీపంలో ఏర్పాటు చేస్తున్నారు. నగరం లోని మురికి నీటిని అక్కడికి తరలించి శుద్ధి చేయడం ద్వారా

మిగతా 2లో..



-నిలిచిపోయిన తునికాకు సేకరణ
-పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్న గిరిజనులు

## గిరిజనుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం..!

**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలం ఏజెన్సీ ప్రాంతంగా గుర్తింపు పొందిన ఈ మండలంలో తునికాకు సేకరణ గత మూడు సంవత్సరాలుగా పూర్తిగా నిలిచిపోయింది. ఈ పరిస్థితి స్థానిక గిరిజనుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం

మిగతా 2లో..





- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాన లక్ష్యమని కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో, పాల్వంచ మండలం ఉల్వనూరు పంచాయితీలోని కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..



## కబ్జాలు.. కమీషన్ల సంగతి..
## బిఆర్‌ఎస్ నేతలకే తెలుసు




-మానసిక స్థితి సరిగ్గా లేని హరీష్
-సీతారామపై చిత్తశుద్ధితో రేవంత్ సర్కార్
-మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/ ఖమ్మం :** కబ్జాలు, కమిషన్ల సంగతి బిఆర్ ఎస్ నేతలకు తెలిసినంతగా మరెవరికి తెలియదని కబ్జా స్థలంలోనే సమావేశం పెట్టి కబ్జాల గురించి మాట్లాడతారా అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. హరీష్ మాట్లాడే తీరు చూస్తుంటే ఆయన మానసిక స్థితి సరిగ్గా లేదని అవగతమవుతుందన్నారు. సోమవారం స్థానిక ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ పదేళ్ల పాటు ఆర్థిక విధ్వంసం సృష్టించి బిఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారన్నారు. రైతుభరోసా రైతులకు సకాలంలో ఇచ్చామని ఇప్పటి వరకు

మిగతా 2లో..

# అంతా ఆయన ఇష్టమే..

(మొదటిపేజీ తరువాయి)

పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం రూ. 30 కోట్లను కేటాయించింది. మురుగునీటిని తరలించే క్రమంలో కాలువలు, పైపులైన్ నిర్మాణం జరుగుతుంది. ఖమ్మం నుంచి కొత్తగూడెం అల్లిపురం వెళ్లే రోడ్డులో గంగమ్మ గుడి వద్ద నుంచి కాలువ నిర్మాణం వివాదస్పదంగా మారింది. లకారం ట్యాంకు బండ్ నుంచి చెరువు బజార్ మీదుగా మురుగు నీటిని ఎస్‌టిపి ప్లాంట్‌కు తరలించే క్రమంలో తీస్తున్న కాలువ, పైపులైన్ నిర్మాణం పాత మురుగు కాలువ ప్రాంతంలోనే జరుగుతుండగా గంగమ్మ గుడి దాటిన తర్వాత మాత్రం ఒకరిద్దరి మెప్పు కోసం కాలువను ప్రైవేటు స్థలాలపైకి తిప్పే ప్రయత్నాన్ని ప్రారంభించడంతో రైతులు అడ్డుకున్నారు. ఇది మొత్తం ఒక ఇంజనీరింగ్ అధికారి కనుసన్నల్లో జరుగుతుందని ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకరిద్దరి కోసమే కాలువ నిర్మాణ ప్రదేశాన్ని మార్పదంతో రైతులు అడ్డుకోవడంతో ప్రస్తుతం ఆ ప్రాంతంలో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. రైతులు పలుమార్లు ఆందోళనలు నిర్వహించినా అధికారి మాత్రం మొండి వైఖరిని విడడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మించిన ఇండ్లకు కూడా నష్టం జరిగే అవకాశం



ఉందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పోరేషన్ కమిషనర్‌తో పాటు ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని కాలువ నిర్మాణ పనులు, ప్లాన్ మార్పు తదితర వ్యవహారాలపై చర్చించి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒక ఉన్నత లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టును ఒకరిద్దరి అధికారుల ఒంటెద్దు పోకడల కారణంగా ఆగిపోకూడదని మేము అన్ని విధాలా సహకరిస్తామని రైతులు అంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# గిరిజనుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం..!

(మొదటిపేజీ తరువాయి)



చూపుతోంది. తునికాకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నప్పటికీ, అనేక బలమైన కారణాల వల్ల ఈ కార్యకలాపాలు నిలిచిపోయినట్లు సమాచారం. ప్రధానంగా అడవులలో తునికాకు ఉత్పత్తి తగ్గిపోవడం, వాతావరణ మార్పులు, అనుమతుల జాప్యం, కాంట్రాక్టర్ల ఆసక్తి లేకపోవడం వంటి అంశాలు ఈ పరిస్థితికి దారితీశాయి. అదనంగా, అటవీ శాఖ నియంత్రణలు కఠినతరం కావడం, సరైన ధరలు లభించకపోవడం కూడా గిరిజనులను ఈ వృత్తి నుండి దూరం చేస్తున్నాయి. పురాతన కాలం నుండి ఎన్నో సంవత్సరాలుగా తునికాకు సేకరణ గిరిజనుల సాంప్రదాయ జీవనోపాధిగా పేరు గాంచింది మరి ముఖ్యంగా వేసవిలో ఎటువంటి పనులు చేయకపోయినప్పటికీ తునికాకు సేకరణ మాత్రం వారిని ఆదుకునేదని స్థానికులు చెప్పున్నారు. ఈ తునికాకు సేకరణలో చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబంలోని సభ్యులందరూ ఒకటిగా కలిసి పని చేసుకునే అవకాశం ఉంటుందని ఇది ఒక పనిలా కాకుండా ఒక ఆహ్లాదకరమైన ఆటల పరిగణించుకొని అందరూ కలిసి పని చేసుకుంటూ కాలాన్ని గడిపే వారని, కానీ ఇప్పుడు ఆ అవకాశమే లేకుండా పోయింది. దీనితో వారు ఇతర ఉపాధి మార్గాల కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక అధికారుల నిర్లక్ష్యం కూడా ఈ సమస్యను మరింత తీవ్రం చేస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో తునికాకు సేకరించిన కూలీలకు బోనసులు ఇస్తామంటూ ఏళ్ల తరబడి వారిని ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇంత వరకు ఎటువంటి బోనసులు అందక అందకపోవడంతో తునికాకు సేకరణపై శ్రద్ధను కోల్పోతున్నారు. సమస్య పరిష్కారానికి ఇప్పటి వరకు ఎటువంటి స్థాయిలో చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తునికాకు సేకరణ పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గిరిజనులకు మద్దతుగా నిలవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, పరిష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# కబ్జాలు.. కమీషన్ల సంగతి బిఆర్‌ఎస్ నేతలకే తెలుసు

(మొదటిపేజీ తరువాయి)

రూ.25వేల కోట్లు ఖాతాల్లో జమ చేశామని కావాలంటే వివరాలు అందజేస్తామని తుమ్మల తెలిపారు. పార్టీలో హరీష్‌రావు స్థాయి ఏమిటో తెలుసుకుని మాట్లాడాలని ఆయన స్థితి సరిగ్గా లేకనే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని ప్రాధాన్యత తగ్గడంతో ప్రత్యర్థులను విమర్శించడం ద్వారా ఏదో సాధించాలని ప్రయత్నిస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు తన చిరకాల స్వప్నమని ఇల్లందు నియోజక వర్గంలోని రోళ్లపాడు వద్ద శంకుస్థాపన చేస్తే ఎందుకు మార్చారని పదేళ్ల కాలంలో నిధులు కేటాయించకుండా ఎందుకు ఆపారని తుమ్మల ప్రశ్నించారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామకు రూ.1500 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. కబ్జాదారుడు, అవినీతి కాంట్రాక్టర్‌ను పక్కనపెట్టుకుని హరీష్‌రావు నీతులు చెబుతుండటం సరికాదన్నారు. రుణమాఫీ పై మాట్లాడే హక్కు బిఆర్‌ఎస్ నేతలకు లేదని ఇక కబ్జాల విషయంలో దేశంలోనే ఏ పార్టీకి లేని చరిత్ర బిఆర్‌ఎస్‌కు ఉందన్నారు. సీతారామ ద్వారా వైరా ప్రాజెక్టుకు సాగునీటిని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో గాడి తప్పిన పాలనను సరి చేసే క్రమంలో కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని బిఆర్‌ఎస్ ప్రారంభించిన మంచి పథకాలను కొనసాగిస్తూనే అదనంగా మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నామని తుమ్మల తెలిపారు. మీడియా సమావేశంలో వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన మక్క రైతులు



ప్రజాపక్షం/ బోనకల్ : మొక్కజొన్న రైతు రోడ్డెక్కాడు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, ఎకరాకు 26 క్వింటాళ్ల నిబంధనను తీసుకురావడాన్ని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. సోమవారం రైతుల ఆందోళనలతో బోనకల్, ఖమ్మం మధ్య గంటల తరబడి రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని ముష్టికుంట గ్రామంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ, సిపిఎం, టిఆర్‌ఎస్, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ముష్టికుంట్ల గ్రామంలో బోనకల్ ఖమ్మం ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, టిఆర్‌ఎస్ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, ఎఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర్‌రావులు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు మొక్కజొన్నలను మధ్య దళారులకు విక్రయించి నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీజన్‌లో పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట పండించినప్పటికీ సరైన కొనుగోలు కేంద్రం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలకు పంటను కొనుగోలు చేస్తుండటంతో నష్టాలు చవిచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్నను దూర ప్రాంతాలకు తరలించాల్సి రావడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి మరింత నష్టపోతున్నామని రైతులు పేర్కొన్నారు. ఇంతకాలం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో పెద్ద ఎత్తున రైతులతో, అఖిలపక్షాలతో ఆందోళనకు దిగడంతోనే ముష్టికుంట, రావినూతలలో కేంద్రాలు ఏర్పాటుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఏదిఏమైనా రోడ్డెక్కితే తప్పా ప్రజా సమస్యలు పరిష్కరించే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించిందని విమర్శించారు. ఇప్పటికైనా మండలంలోని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మేజర్ గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దిగ్గి వెంకటేశ్వర్లు, సుంకర రాంబాబు, దొప్పా ప్రసాద్, నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీ దేవిపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తాను చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణమే కొనుగోలు కేంద్రాలు మంజూరు చేశారని తెలిపారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మినష్టపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, రైతులకు తూకం, నగదు చెల్లింపుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు కొలగొద్దని, అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. నియోజకవర్గ రైతాంగ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ హామీ ఇచ్చారు. లక్ష్మీ దేవిపల్లి మండలంలో అంగన్ వాడీ టీచర్లకు సెల్ ఫోన్లు అందించారు. అంగన్వాడీలకు వచ్చే పిల్లలకు చక్కటి పౌష్టికాహారాన్ని అందించాలని, బాలింతలు, గర్భిణీలకు బలవర్ధకమైన ఆహారాన్ని ఇవ్వాలని చెప్పారు. పిల్లల చదువులకు అంగన్వాడీలు తొలిమెట్టు అని, ఆట పాటలతో కూడిన చదువులు అందించాలని సూచించారు. తహశీల్దార్లు శిరీష, దారా ప్రసాద్, ఎంపిడిఓ బొగ్గా నారాయణ, సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ లక్ష్మీ దేవిపల్లి మండల కార్యదర్శి ధీటి లక్ష్మీ పతి,అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుర్రం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బరపటి వాసు, సర్పంచ్‌లు వాసం రుద్ర, కుర్సం రాములు, రాంబాబు, శేఖర్ బాబు, శ్రీనివాసరావు, వైస్ గిరి, గౌతమి కృష్ణ, యాకయ్య, శ్రీను, వజ్జా వ ఆసు, అప్పారావు, రంజిత్, రవి, సోమయ్య ప్రసాద్, స్వర్ణలత, నిమ్మగట్ట వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, పాషా, చింటూ, గోవింద్, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై మంత్రి తుమ్మల సమీక్ష



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం జిల్లాతో పాటు ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో సమీక్ష జరిపారు. సోమవారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమై అభివృద్ధి పనులపై సమీక్షించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, సైడ్ డ్రైన్ల నిర్మాణం, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించారు. ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలన్నారు. నిర్దేశించిన సమయంలోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.

# ప్రజావాణికి అధికారులు డుమ్మా

### - హెచ్చరికలు జారీచేసిన తహసీల్దార్



ప్రజాపక్షం/కల్లూరుః కల్లూరులోని ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో తహశీల్దార్ బ్రహ్మేశ్వరరావు గైర్హాజరైనవారికి ఫోన్ ద్వారా సమాచారంతో హెచ్చరికలు జారీ చేశారు. మరోసారి గైర్హాజరు అయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. 23 శాఖ లఅధికారులు హాజరు కావలసి ఉండగా సమయ ప్రకారం 11 మంది మాత్రమే హాజరు కావడంతో తహశీల్దార్ ఫోన్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలకు సమాధానకర్తలుగా ఉండే అధికారులు ప్రజావాణికి హాజరు కాకపోవడంతో తహశీల్దార్ అప్పటికప్పుడే సమాధానం అందించాల్సి ఉండగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందజేస్తానని తెలిపారు.

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



ప్రజాపక్షం/కొణిజర్ల : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంతి చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వైరా మున్సిపాలిటీ దుద్దెపూడి 15వ వార్డులో టిడిపి మండల అధ్యక్షుడు తాతా సుధాకర్ ఆధ్వర్యంలో టిడిపి కొణిజర్ల మండల ఉపాధ్యక్షుడు షేక్ సైదులు కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగంగా హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసి ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దెపూడి గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ అహ్మద్, చెరుకుమల్లి వెంకటయ్య, షేక్ పెద్దమీరా, ఓర్సు నాగరాజు, మరియదాసు, దానేలు, శాంతయ్య, షేక్ యాకూబ్‌మియా, షేక్ సోంద్, షేక్ హుజీబాబా, తెలుగుదేశం మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల



ప్రజాపక్షం/వైరా: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర రైతాంగానికి రెండో విడత రైతు భరోసా నిధుల వర్చువల్‌గా విధులు చేశారు. ఈ కార్యక్రమాన్ని రైతుల్లో కలిసి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం రైతువేదిక నందు శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ రైతులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. దాంట్లో భాగంగా రైతులకు రైతు భరోసాతో పాటు వరి ధాన్యానికి క్వింటాకు రూ.500ల బోనస్ అందిస్తూ ప్రతి వరి ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతుకు భరోసాను కల్పిస్తుంది. ఒక పక్క రైతు సంక్షేమం, వారి అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను కృతనిశ్చయంతో అమలు చేస్తూ ప్రజాపాలన అమలు చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుధ్యం ప్రాధాన్యంతో వ్యాధులకు అడ్డుకట్ట



## -వ్యాధుల నియంత్రణపై అదనపు కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు మందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చునని అదనపుకలెక్టర్ డా॥ పి.శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో వెక్టర్ బార్న్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని కోరారు. జిల్లా అధికారి ఫీల్డ్ సందర్శనలు నిర్వహించే సమయంలో ఎక్కడైనా పారిశుధ్యం మెరుగుపర్చాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ, మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమలు నీటిలో పెరుగుతాయని ఎక్కడ నీటి నిల్వ ఉండకూడదని, త్రాగునీటి లీకేజీలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పొదలను తొలగించి దోమల పెరుగుదలను నివారించాలన్నారు. ప్రజల్లో పారిశుధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి వెక్టర్ వ్యాధి నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియా, డెంగ్యూ కేసులను గుర్తించి వెంటనే చికిత్సలు అందించాలన్నారు. ప్రతి గ్రామంలో మే నెలలో ఆయిల్ బాల్స్ సరిపడ నిల్వ ఉంచాలన్నారు. పిహెచ్‌సి స్థాయిలో అవసరమైన టెస్ట్ కిట్లు మందులు సిద్దంగా ఉంచాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలన్నారు. గత చరిత్ర ఆధారంగా గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రామారావు, డిపివో రాంబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లు పేరుతో మోసం చేసిన మోడీ



## మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి

**ప్రజాపక్షం/వైరా:** చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించుటకు పార్లమెటులో మహిళా బిల్లును అడ్డం పెట్టుకొని ఇతర చట్టాలను 131వ రాజ్యాంగ సవరణ చేయుటకు మోడీ ప్రభుత్వం మహిళలను మోసం చేశారని జాతీయ మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి అన్నారు. జాతీయ మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా మహాసభలు మే16వ తేదీన వైరా పట్టణంలో జరగబోతున్న సందర్భంగా సోమవారం సిపిఐ నాయకురాలు వైరా మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో లతాదేవి మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలు రాజ్యాధికారంలో వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల కోసం జాతీయ మహిళా సమాఖ్య మాజీ నాయకురాలు, మాజీ పార్లమెంటు సభ్యురాలు గీతా ముఖర్జీ గత అనేక సంవత్సరాలుగా పార్లమెంటులో పోరాటం చేశారని గుర్తు చేశారు. గతంలో కాంగ్రేస్ పార్టీ అదికారంలో ఉన్నప్పుడు మహిళల పట్ల ఏ విధంగా వ్యవహరించిందో ప్రస్తుతం బిజెపి కూడా అదే పద్ధతులు అవలంభిస్తుంది తప్ప చిత్తశుద్ధితోటి మహిళా రిజర్వేషన్లు తీసుకోవడం కోసం ప్రయత్నం చేయటం లేదని విమర్శించారు. రాజకీయంగా సామాజికంగా ఎంతో చైతన్యవంతమైన వైరా పట్టణంలో జరిగేటటువంటి జిల్లా మహాసభలను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు పోటు కళాశతి, గౌరవ సిపిఐ వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రాబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, రైతు సంఘం మండల నాయకులు కొండా రామకృష్ణ, అమర్లపూడి అనిల్, కోట నాగేశ్వరరావు, నల్లమోతు నరేష్, కలక పుల్లయ్య, బండారుపల్లి రవి, యామాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, ట్రంప్ దోస్తితో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం

**ప్రజాపక్షం/తల్లాడ :** మోడీ ట్రంప్ దోస్తితో వ్యవసాయరంగానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, రైతాంగ పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందని రైతాంగ పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం మూడవ ఖమ్మం జిల్లా మహాసభలు సోమవారం తల్లాడ వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ప్రారంభ సూచికంగా రైతు సంఘం సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు రైతు సంఘం జెండా విష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ మహాసభ దుర్గి కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ మన సరుకులు అమెరికాకు వెళ్లితే 50శాతం సుంకలు చెల్లించాల్సి ఉందని అమెరికా వస్తువులు మన దేశానికి వస్తే పన్ను మినహాయించే విధంగా ట్రంప్ మోడీ ఒప్పందాలు ఉన్నాయని, అమెరికా విక్రయించే పత్తి తదితర వస్తువులను ఇండియాలో అమ్మడంతో మన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 1936వ సంవత్సరంలో ప్రారంభమైన రైతాంగ పోరాటం 90 సంవత్సరాలకు చేరిందన్నారు. దున్నే వాడికే భూమి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పది వేల గ్రామాలకు విముక్తి కల్పించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచేలా పోరాటాలు తీవ్రతరం చేయాలని రైతు సంఘం రైతాంగ పోరాట ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్య.కా.సం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, శీలం పకీర్, అమ్మ గిరిజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరభద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు, జిల్లా నాయకులు బండి రమేష్, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణం కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయులు సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, డిఐఎఫ్ఐ నాయకులు మేడి బలరాం, వంగూరి సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.



# బస్ డిపోలో అగ్నిమాపక అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సత్తుపల్లి బస్ డిపోలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానంపై విపులంగా వివరించారు.డిపో మేనేజర్ జి. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు. సత్తుపల్లి కేంద్ర అగ్నిమాపక అధికారి వై. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, అగ్ని ప్రమాదాలను ముందుగానే నివారించడం అత్యంత ముఖ్యమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, అగ్నిమాపక పరికరాల వినియోగం, భద్రతా ప్రమాణాలు వంటి అంశాలను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఈ. రమేష్ (ఎల్‌ఎఫ్ఎఫ్), ఎం. మోషేబాబు (ఎఫ్ఎఫ్‌టీ), జి. వీరబాబు (ఎఫ్ఎఫ్), జి. రవికాంత్ (ఎఫ్ఎఫ్) పాల్గొని ప్రాయోగిక ప్రదర్శనలు ఇచ్చారు.



# ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 76 జన్మదిన వేడుకలను మధిరలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు అధ్యక్షతన చావా శివాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మంచి పట్టుదల, కార్య దీక్ష, ముందుచూపు గల వ్యక్తి అని, ఆర్థిక ఇబ్బందుల్లో కూడా సంపద సృష్టించే గలిగిన నాయకుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నవ్యాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పట్టణంలోని వికలాంగుల సేవాసదనంలో అన్నదానం, మధిర 100పడకల ఆసుపత్రిల్లో రోగులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బోడేపూడి రేవతి, ములకలపల్లి వినయ్‌కుమార్, టిడిపి పట్టణ కార్యదర్శి చుట్టు వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల కొండ, మేడేపల్లి రాణి, పాశం రామనాథం, అనుమోలు సతీష్, వెరపల్లి కోటేశ్వరరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, పోతినేని కోటేశ్వరరావు, మన్నెపల్లి రత్నకుమారి, వాసిరెడ్డి ఈశ్వరరావు, చెన్నం స్వామి పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు, నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా వైరా పాత బస్టాండ్ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు కేక్‌ని కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు తినిపించారు. ప్రయాణీకులకు, కార్యకర్తలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి వారితో పుట్టినరోజును ఒక పండుగలా జరుపుకున్నారు. అనంతరం బైక్ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు చావా ఉషారాణి, కాంతారావు, అయ్యప కోడెదాసు, అప్పారావు, మన్నేపల్లి ప్రదీప్, నూకవరపు అయ్యప్ప చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చింతకాని :** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి , టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం చింతకాని మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. చింతకాని మండల పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తేలుకుంట్ల మాట్లాడుతూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతోనే నేడు తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు, మండల ఉపాధ్యక్షుడు నన్నక రామారావు, నాయకులు మల్లెల సత్యనారాయణ, బండి ప్రసాద్, షేక్ జానిమియా, సామినేని అప్పారావు, చింతనిప్పు ఉమారావు, లక్ష్మీ ప్రసాద్, కూచిపుడి సతీష్, పొనుగోటి బాబు, మోహన్‌రావు, తాళ్ళూరి రాము, శివరాం, జక్కి వీరబాబు, గురజాల చిన్న మాధవ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానానికి నగదు వితరణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** శ్రీ విశాలక్ష్మి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే అన్నదానానికి చిన్నారి అక్కి బెన్సిక నగదు వితరణ చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి చిన్నారి అక్కి బెన్సిక తాను దాచుకున్న పాకిట్ మనీ నుంచి రూ.775 లను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసింది. చిన్న వయస్సులోనే సేవాభావాన్ని చూపించిన బెన్సిక ను ఆలయ ఛైర్మన్, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు అభినందించారు. అదేవిధంగా కొండపల్లి శ్రీధర్‌రావు అన్నదానానికి రూ.6వేలు విరాళం అందజేశారు. ఈలప్రోలు నితీష్, కలు రాములు, రామకృష్ణ లు అన్నదానానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని అందజేశారు. వీరికి కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని రాజులపాలెం గ్రామానికి చెందిన స్వర్ణ నర్సింహారావు(62) వడదెబ్బకు గురై ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాగేశ్వరరావు తన సొంత అవసరాల నిమిత్తం మధ్యాహ్నం నర్సింహాపురం గ్రామం వెళ్లి వచ్చాడని, సాయంత్రం 5గంటల సమయంలో చూడగా మృతి చెంది ఉన్నాడని భార్య గోవిందమ్మ తెలిపింది. వెంటనే కుటుంబసభ్యులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా సోమవారం ఉదయం జిపిఓ శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను వివరాలను అగిగి తెలుసుకున్నారు. నర్సింహారావు మృతదేహాన్ని పోస్టుమార్టంకు మధిరకు తరలించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు గోపాలరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు. మృతదేహాన్ని గ్రామ సర్పంచ్ గురజాల మరియమ్మ, ఉపసర్పంచ్ కోగంటి భాగ్యమ్మ, కోగంటి సత్యనారాయణ, గుమ్మళ్ళ మోహన్‌రావు, స్వర్ణభీమయ్య తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నాణ్యత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కలెక్టర్ అంకిత్**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం:** సంంక్షేమ వసతి గృహాల్లో పిల్లలకు అందించే ఆహార పదార్ధాలను నాణ్యతో అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ అంకింత్ అన్నారు. సంక్షేమ వారోత్స వాల్లో భాగంగా సోమవారం ఆయన మండలంలోని మహాత్మాగాంధీ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది పరిశీలించారు. వంటతయారీ ప్రక్రియను స్వయంగా చూశారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సూచించారు. పనికి రాకుండా ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన ఆయన కరెంటు సమస్యను పరిష్కరించి ప్లాంట్ పనికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం నంద్యా తండాలో ఉన్న ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూడాలని ఆదేశించారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రత్యేకాధికారి శ్రీరామ్, తహశిల్దార్ వీరభద్రం, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణాపై కఠిన చర్యలు

**-పాల్వంచ సీఐ సతీష్ కుమార్**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మోరంపల్లిబంజర్ గ్రామంలో నిర్వహించిన పశువుల సంత సమావేశంలో పాల్వంచ సీఐ సతీష్ కుమార్ అక్రమ పశువుల రవాణాపై తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం సర్పంచ్ బొర్రా సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పశువులను తరలించే సమయంలో సంబంధిత పత్రాలు తప్పని సరిగా ఉండాలని సూచించారు. రైతులకు సంబంధించిన గేదెలను తరలించే సమయంలో వాహనాల్లో పరిమితికి మించి పశువులను ఎక్కడించకూడదని తెలిపారు. ట్రాలీ లేదా ఆటోల్లో ఒకటి లేదా రెండు, మినీ వాన్‌లలో గరిష్టంగా నాలుగు పశువులకే అనుమతి ఉంటుందని, అది కూడా అధికారుల అనుమతితోనే జరగాలని చెప్పారు. దూర ప్రాంతాలకు పశువులను తరలించే సందర్భంలో మేత, మంచినీటి సదుపాయం కల్పిస్తూ, కొంత దూరం ప్రయాణించిన తర్వాత విశ్రాంతి ఇవ్వాలని సూచించారు. గర్భిణీ గేదెలు లేదా పుట్టిన దూడలతో ఉన్న పశువులను తరలించేటప్పుడు వెటర్నరీ డాక్టర్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. సంత ప్రాంతం నుండి పశువులను కటికశాలలకు తరలించడాన్ని పూర్తిగా నిషేదిస్తున్నామని, అలాంటి చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. అక్రమంగా రవాణా చేస్తూ పశువులకు హానికరంగా వ్యవహరిస్తే వాహనాలు సీజ్ చేసి, బాధ్యతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారపు సంతను ప్రశాంతంగా నిబంధనల ప్రకారం నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్ఐ నాగబిక్షం, పంచాయితీ కార్యదర్శి భవాని, వెటర్నరీ డాక్టర్ రాజేందర్, పంచాయితీ సభ్యులు, గ్రామ పెద్దలు, సంత నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని వాగులో అక్రమ ఇసుక దందా బట్టబయలు

**-20 టిప్పర్ల ఇసుక తరలింపు**
**-ఎక్స్కవేటర్ సీజ్, నిందితులపై కేసు నమోదు**
**-అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తప్పవు**
**కుక్కునూరు ఎస్ఐ రాజారెడ్డి హెచ్చరిక**





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లోని కిన్నెరసాని వాగు సమీపంలో సీతారాంనగర్ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను కుక్కునూరు పోలీసులు బట్టబయలు చేశారు. ఈఘటనకు సంబంధించిన క్రైమ్ నంబర్ 41/2026 కింద బిఎన్ఎస్ సెక్షన్లు 329(3), 318(4), 303(2), ఎంఎండిఆర్ చట్టం 21(1), పిడిపిపి చట్టం 3 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ కె రాజారెడ్డి తెలిపారు. ఈనెల 19వ తేదీన సుమారు 11గంటల సమయంలో గుట్టు చప్పుడు కాకుండా ఇసుక తవ్వకాలు జరిపి సుమారు 20 టిప్పర్ లోడ్ల ఇసుకను తెలంగాణకు తరలించినట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ కె రాజారెడ్డి నేతృత్వంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అక్కడ గుంతలు, తవ్వకాలు ఆనవాళ్లు కనిపించడంతో పాటు టాటా హిటాచీ ఎక్స్ 130 ఎక్స్కవేటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఏ 1 బి అచ్చయ్య, ఏ 2గా పోతనబోయిన చంద్రరావుల ఆధ్వర్యంలో ఈ అక్రమ తవ్వకాలు నిర్వహించినట్లు తేలింది. వీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలానికి చెందిన వారు. ఏ3గా వ్యక్తి ఎక్స్కవేటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్నట్లు వెల్లడైంది. ఈసందర్భంగా ఎస్ఐ రాజారెడ్డి మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, అక్రమ రవాణాలో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని హెచ్చరించారు. అక్రమ ఇసుక దందా వల్ల ప్రభుత్వ ఆదాయం దెబ్బతినడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కఠిన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

# కోండ్రు రామచంద్రుకు జాతీయ అవార్డు ప్రదానం



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించిన జాతీయ అవార్డు ప్రదాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన కోంద్రు రామచంద్రు కు జాతీయ స్థాయి అవార్డు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సమాజ సేవలో చేసిన కృషి అంబేద్కర్ సిద్ధాంతాల ప్రచారం ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చిత్తశుద్ధిని గుర్తించి అవార్డు ప్రదానం చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ హాజరై రామచంద్రు సేవలను కొనియాడారు అలాగే తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిఐ కమిషనర్ భూపాల్ మహిళా తహసీల్దార్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధ పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ వేడుక లో గాన కోకిల గాయకుడు గిద్దె రామనర్సయ్య తన గానం తో ఆకట్టుకోగా వెంకటేశం గాదె కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు అవార్డు అందుకున్న కోంద్రు రామచంద్రు ఆనందం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు అభిమానులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనను అభినందించారు.

# ఘనంగా పోషణ్ పక్వాడా



**ప్రజాపక్షం/పాల్వంచ :** పిల్లలకు చిన్నతనం నుండే పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యంగా ఎదుగుతారని కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ పాల్వంచ డివిజన్ 36, 38, 45 వ, డివిజన్ కార్పోరేటర్లు బత్తుల మధుచంద్, పైడిపల్లి జయలక్ష్మి, దంతెబోయిన నరేష్‌లు అన్నారు. మూడు డివిజన్‌లలోని అంగన్‌వాడీ సెంటర్‌లకు చెందిన పోషణ్ పక్వాడా కార్యక్రమం 35వ, డివిజన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్న ప్రాసనలు జరిపించారు. గర్భిణీలు ఆకుకూరలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. దీనితో పుట్టబోయే పిల్లలు మంచి ఆరోగ్యంగా జన్మిస్తారని చెప్పారు. అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, సమతుల్య ఆహారం, మాతా శిశు సంరక్షణపై సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ దిశగా అంగన్‌వాడీ టీచర్లు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. దీనికి తమ వంతుగా సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నంద్రుదీపా, టీచర్లు పెరుమాళ్ళపల్లి సౌభాగ్యం, జిల్లేపల్లి సుగుణావాణి, ఎన్నబోయిన ప్రమీల, ఎస్‌కే. మౌలాలి, గడ్డం గీత, నందిగామ నాగులు, బండి కళావతి పాల్గొన్నారు.

# భగీరథ పనులను పరిశీలించిన ఎంపీడీవో, సర్పంచ్



**ప్రజాపక్షం/పినపాక:** వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామని పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక సర్పంచ్ సనప అనిత, సెక్రటరీ ఉపేందర్‌తో కలిసి భూపాల పట్నం ప్రధాన రహదారి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. తాగునీటి ఇబ్బంది ఉన్నచోట ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది పీరయ్య, పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో డీఈఓ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం చంద్రుగొండ కేజీబీవీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా వంటగది, భోజనశాల ప్రాంగణాన్ని పరిశీలించి, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మురికి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుని పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహసీల్దార్ డి జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎంఈఓ సూరయ్య, కస్తూరిబా పాఠశాల స్పెషలాఫీసర్ కవిత, పాఠశాల హెచ్ఎం, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పథకాలపై కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని తుంగూరు దయాకర్ రెడ్డి సూచించారు....నెలకొండపల్లి మండలంలోని కోనాయ గూడెం టిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది .కోనాయిగూడెం పంచాయతీ వార్డు సభ్యులు డేగటి నాగేంద్రబాబు ,మాజీ వార్డు సభ్యులు కర్ల పూజా రాణి అశోక్ లు సోమవారం కాంగ్రెస్ లో చేరారు వీరికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి దయాకర్ రెడ్డి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, తిగుళ్ల భవాని పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల ఫారం నుండి నాటుకోళ్లు చోరీ

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** తిప్పనపల్లిలో గల నాటుకోళ్ల ఫారం నుండి రూ 2.50లక్షలు విలువ చేసే నాటుకోళ్లు చోరీ చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిప్పనపల్లి గ్రామానికి చెందిన కందిమళ్ల శ్రీను తనకు గల నాటుకోళ్ల ఫారంలో సుమారు వందకు పైగా నాటుకోళ్లు సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఇనుప ఊచనలను కత్తిరించి కోళ్లను ఎత్తుకెళ్లారు. ఉదయం కోళ్లకు మేత వేద్దాం అనుకున్న సమయంలో చోరీ జరిగిన విషయాన్ని గమనించి బోరున విలపించాడు. ఎత్తుకెళ్లిన నాటుకోళ్లు రెండున్నర లక్షలకు పైగా ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. అప్పు చేసి నాటుకోళ్ల పెంపకం మొదలు పెట్టామని, దొంగలు ఉన్న కోళ్లను మొత్తం ఎత్తుకెళ్లడం వల్ల అప్పులు తీరేదెట్లా అని విలపించాడు. చోరీపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. తనకు న్యాయం చేయాలని రైతు కోరుతున్నాడు.

# 01-05 తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ గిరిజన మినీ గురుకులం బాలికల విద్యాలయాల్లో 0105 తరగతుల్లో మిగిలిపోయిన సీట్ల కోసం ఈ విద్యా సం.లో దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ పిఓ రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పినపాక మండలంలో ఉన్న బాలికల విద్యాలయంలో బ్యాక్ లాగ్ సీట్లు ఉన్నాయని, స్థానిక మండల విద్యార్థినీలకుప్రథమ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ఆ తర్వాతే ఇతర మండలాల విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. 1వ తరగతిలో 30, 5వ తరగతిలో 05 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల వారు ఈనెల 21 నుండి మే 7వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 7702652708, 9701495907 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# నాణ్యతతో పనులు చేపట్టాలి

**-సిసి డ్రైన్లకు మంత్రి తుమ్మల శంకుస్థాపన**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని 44వ డివిజన్‌లో రూ. 1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్ పనులకు వైరా ఎంఎల్‌ఎ రాందాస్ నాయక్ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలకు దీర్ఘకాలం ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పర్యవేక్షించాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# చిన్నారులు, గర్భిణులు సంరక్షణలో అంగన్వాడీల పాత్ర కీలకం

**- ఎంఎల్‌ఏ కూనంనేని**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** అంగన్వాడీల సేవల విజయవంతానికి డిజిటలైజేషన్ ఎంతో తోడ్పడుతుందని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం లక్ష్మీ దేవిపల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన సెల్‌ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అంగన్వాడీల పనితీరులో సాంకేతికత కీలక మార్పులు తెస్తుందని, దీనివల్ల పారదర్శకత పెరుగుతుందన్నారు. సమాజంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంరక్షణలో అంగన్‌వాడీల పాత్ర అత్యంత కీలకం అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అట్టడుగు ప్రజలకు చేరేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతీ ఒక్కరూ ఈ సాంకేతికను అందిపుచ్చుకుని బాధ్యతగా పనిచేయాలని ఎంఎల్‌ఏ సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బందితో పాటు తహశిల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, హరీష్, సిపిఐ మండల కార్యదర్శి ధీటి లక్ష్మీపతి, నిమ్మగ్గ వెంకటేశ్వరరావు, స్థానికులు రాంబాబు, లక్ష్మణ్, పాషా, చింటూ, గోవింద్, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పని చేసే వారికి ప్రాధాన్యత

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పని చేసే వారికి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర కమిటీలో ప్రాధాన్యత లభించిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కృతజ్ఞత సభలో నూతనంగా ఖమ్మం నగర కమిటీలో నియమితులైన సభ్యులంతా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. తమ కష్టానికి ప్రతిఫలంగా పదవులు వచ్చాయని ఈ సందర్భంగా మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మీకు వచ్చిన పదవులు ఎవరు సిఫారసు చేయలేదన్నారు. డివిజన్లలో కార్యకర్తలు, ప్రజల ద్వారా మిమ్మల్ని నగర అధ్యక్షులు దీపక్ చౌదరి ఎంచుకున్నారని తెలిపారు. డివిజన్‌లో సమస్యల పరిష్కారంతో పాటు రాబోయే కార్పోరేషన్ ఎన్నికల్లో నూతన కమిటీ బాధ్యతగా పనిచేయాలని తెలిపి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ కమిటీ ఏర్పాటుకు ముందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వారి సలహాలు, సూచనలను తీసుకున్నట్లు తెలిపారు. అన్ని డివిజన్లలో పర్యటించి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మేయర్ పునుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమ నేత చావా శ్రీహరి మృతి

**-పలువురి నివాళి**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** విద్యార్థి ఉద్యమ నేత, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చావా శ్రీహరి (66) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. ఒక దశాబ్దం పాటు ఖమ్మం జిల్లా విద్యార్థి ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిన శ్రీహరి కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన హైస్కూల్ విద్యను రాజేశ్వరపురంలో, కళాశాల విద్యను ఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కళాశాలలో పూర్తి చేశారు. ఆరోజుల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు జనరల్ ఎన్నికలను తలపించే రీతిలో జరిగేవి. పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకునిగా, కళాశాల సహాయ కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా, కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షునిగా శ్రీహరి పనిచేశారు. ఎమర్జెన్సీలోనూ ఆ తర్వాత కూడా విప్లవ పంథాను అనుసరించిన శ్రీహరి ఒక దశలో ప్రభుత్వ దౌర్జన్యానికి బలవుతాడన్న విస్తృత ప్రచారం కూడా జరిగింది. బిఈడి పూర్తి చేసిన ఆయన ఒకట్రెండు ప్రైవేటు ఉద్యోగాల తర్వాత ప్రభుత్వ ఉపాధ్యాయునిగా సుదీర్ఘ కాలం పని చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ కాలం పనిచేసిన శ్రీహరి తుదిశ్వాస వరకు వామపక్ష ఉద్యమ భావజాలంతో జీవించారు. పోటు ప్రసాద్ (పుల్లయ్య) ప్రోద్బలంతో విద్యార్థి ఉద్యమంలోకి వచ్చిన ఆయన రాజకీయ పార్టీలకు అతీతంగా స్నేహ సంబంధాలను కొనసాగించారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, వివిధ పార్టీలు, సంఘాల నేతలు అశోక్, ఆకుతోట ఆదినారాయణ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# అదనపు కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయండి

**-కలెక్టర్లను ఆదేశించిన మంత్రి తుమ్మల**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అధిక మొత్తంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు వస్తున్న దృష్ట్యా రైతులకు ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చోట అదనపు కొనుగోలు సెంటర్లను ప్రారంభించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్లను సోమవారం ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో 200 కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సేకరించిన మొక్కజొన్నను కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములకు త్వరగా తరలించే ఏర్పాట్లు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

# ఘనంగా చంద్రబాబునాడు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండల కేంద్రంలోని కల్లూరు రోడ్డులో తెలుగుదేశం పార్టీ దిమ్మె వద్ద టిడిపి మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు మాట్లాడుతూ తెలుగువారి ప్రతిభని ప్రపంచానికి పరిచయం చేసిన విజనరీ, సంక్షేమ ప్రగతి రెండు చక్రాలుగా రాష్ట్రాన్ని అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా ముందుకు నడిపి తెలుగు వారి దశదిశ మార్చిన ప్రజా నాయకుడు, ప్రజా రాజధాని అమరవాతి సృష్టికర్త చంద్రబాబునాయుడని కొనియాడారు. భవిష్యత్‌లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, టిడిపి మండల నాయకులు రావూరి రవిప్రసాద్, వడ్డేపల్లి రామారావు, పట్టణ అధ్యక్షుడు మొక్క కృష్ణార్జున్, కొమ్మినేని సత్యనారాయణ, సురేష్‌బాబు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, దుగ్గినేని వెంకటేశ్వర్లు, గొడ్ల దానయ్య, నరపోగు ప్రసాద్, కొమ్మినేని రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలగారంలో చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలగారం గ్రామ ఉపసర్పంచ్ సిలివేరు నర్సింహారావు ఆధ్వర్యంలో రాముల వారి గుడి దగ్గర చలివేంద్రాన్ని తల్లాడ ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, సర్పంచ్ భూక్యా కాళోజి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, వారాల అజయ్‌కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరామారావు, మహేంద్ర, డీలర్ నర్సింహారావు, ఏసు, నాగు, బద్దు, గాంధీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సన్ రైజ్ సేవలు ప్రశంసనీయం

**తల్లాడ ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు**




**ప్రజాపక్షం/కొణిజర్ల :** సన్‌రైజ్ సంస్థ సేవలు ప్రశంసనీయమని తల్లాడ ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు అన్నారు. మండల పరిదిలోని రామనర్సయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సన్‌రైజ్ సంస్థ ఆధ్వర్యంలో వస్తువులు వితరణగా అందించారు. ఏనుగు సుమన్‌బాబు తండ్రి ఏనుగు రాఘవయ్య జయంతి సందర్భంగా సన్‌రైజ్ సంస్థ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో సుమారు 15 వేల రూపాయల విలువైన బేబీ చైర్స్, గర్భిణీస్త్రీలు, బాలింతలకు కుర్చీలు, వాటర్ క్యాన్స్, ఫ్యాన్‌లు, మొదలైన వస్తువులు సోమవారం పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతు సన్‌రైజ్‌సంస్థ సేవలు అభినందనీయమని అన్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వస్తువులు పంపిణీచేయడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. బిజేపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు మాట్లాడుతు ఈరోజు తమ ద్వారా అందించిన వస్తువులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాల తీదాస్, సంస్థ ప్రతినిధులు శోభన్‌బాబు, అంగన్‌వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పొడి చెత్త, తడి చెత్త పై అవగాహన



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలువురు సర్పంచులకు, కార్యదర్శులకు గ్రామాల్లో పొడి చెత్త తడి చెత్త పై అవగాహన కార్యక్రమం ఎంపీ ఓ ఏనుగు సురేష్ బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువు తయారుచేసి ఆర్థికంగా గ్రామపంచాయతీకి ఆదాయం తెచ్చుకోవచ్చని గ్రామంలో పలు రకాల కార్యక్రమాల ద్వారా ఆదాయాలను పెంపొందించుకోవచ్చని వివరించారు.మండల పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు ఒక అవగాహనపై కార్యక్రమాలను నిర్వహించినట్లయితే ఆర్థికంగా బలపడవచ్చు నని పేర్కొన్నారు. ముఖ్యంగా పెద్ద పంచాయతీలలో ఆదాయాలకు ఎక్కువగా అవకాశం ఉందని, వారు సర్పంచ్, కార్యదర్శులు, సిబ్బందితో అవగాహనగా కార్యక్రమాలను నిర్వహిస్తే ఆదాయ మార్గాలు ఎంపిక చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కోరుకొండి గీతారెడ్డి, ఎర్రబోయినపల్లి, శ్రీనివాసరావు, బత్తులపల్లి, లక్ష్మీపురం, నరేంద్ర, పేరువంచ తదితర గ్రామాలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు హాజరయ్యారు.